COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 26 డిసెంబర్, 2021

**రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు ఉపసంహరించుకోవాలి.**

వినియోగదారులపై ఆర్థిక భారం మోపే విద్యుత్ సంస్కరణలు రాష్ట్రంలో అమలు చేయవద్దని సిపిఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ కమిటి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

డిస్కామ్‌ల ఆర్థిక ఇబ్బందులను తొలగించే పేరుతో కేంద్రం ప్రవేశపెట్టిన రీవ్యాంప్‌డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (ఆర్.డి.ఎస్.ఎస్) వల్ల వినియోగదారులపైనా, ఉద్యోగుల పైన తీవ్ర భారం పెరుగుతుంది. సంస్కరణల్లో భాగంగా ప్రీపెయిడ్ మీటర్లు బిగించడం వల్ల ముందుగానే వినియోగదారులు డబ్బులు చెల్లించాల్సి వస్తుంది. ఆటోమెటిక్‌గా భారాలు మోయాల్సి వస్తుంది. ఈ మీటర్ల మార్పిడికి వేల కోట్ల రూపాయిలు ఖర్చు చేయాల్సి వచ్చి ఈ భారం అంతిమంగా ప్రజలపైనే పడుతుంది.

సబ్‌స్టేషన్లలో పని చేసే సిబ్బంది పని కోల్పోతారు. విద్యుత్ రంగంలో సిబ్బంది కొరతతో ఉద్యోగులపై పని భారం రెంరుగుతుంది. విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తే రాష్ట్రానికి నిధులు ఇస్తామంటూ కేంద్రం చూపే ఆశలకు లొంగి ప్రజలపై భారాలు మోపే ఆలోచన విరమించుకోవాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి